బీఆర్ఎస్ పాలనతోనే సంక్షేమం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

వలస ఆదివాసీలతో మాట్లాడుతున్న రేగా

మణుగూరు టౌన్, ఏప్రిల్ 25: కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మండలంలోని బుగ్గ పంచాయతీ ఖమ్మంతోగు, బుగ్గవలస గ్రామాల్లో పర్యటించారు. అక్కడి ఆదివాసీలతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. నాయకులు పోశం నర్సింహారావు, ముత్యం బాబు, రామిరెడ్డి పాల్గొన్నారు.

'నామా' గెలుపు లక్ష్యంగా పని చేయండి

మాట్లాడుతున్న తాళ్లూరి జీవన్

అశ్వారావుపేట, ఏప్రిల్ 25: ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపునకు సమష్టిగా కృషి చేద్దామని పార్టీ శ్రేణులకు నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ తాళ్లూరి జీవన్ పిలుపునిచ్చారు. వారితో ఆయన గురువారం అశ్వారావుపేటలో సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచారానికి మండల, బూత్ స్థాయి కమిటీలను నియమించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను, ప్రభుత్వ వైఫల్యాలను, బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, నాయకులు తాటి వెంకటేశ్వర్లు, యూఎస్ ప్రకాశ్‌రావు, రావు జోగేశ్వరరావు, బోయినపల్లి సుధాకర్, సంకా ప్రసాద్, తాడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. నామా నాగేశ్వరరావు గెలవాలని కోరుతూ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి దంపతులు గురువారం ఏపీలోని కోనసీమ జిల్లా వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు.

అదనపు కలెక్టర్ పర్యటన

పాఠశాలను సందర్శిస్తున్న అదనపు కలెక్టర్

గుండాల, ఏప్రిల్ 25: అదనపు కలెక్టర్ విద్యాచందన గురువారం మండలంలో పర్యటించారు. మొద్దులగూడెం, నర్సాపురం, లింగగూడెం, చీమలగూడెం కిష్టాపురం (బాటన్న నగర్) పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. స్థానిక జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు. కాచనపల్లి, మామకన్ను, ముత్తాపురం పంచాయతీ నర్సరీలను పరిశీలించారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, కూలీలకు రోజుకు రూ.300 కూలి వచ్చేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో పెండెకట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 25: జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయని డీఈవో వెంకటేశ్వరచారీ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ పరీక్ష కోసం మూడు సెంటర్లను ఏర్పాటు చేయగా 575 మంది అభ్యర్థులకు 489 హాజరు కాగా 86 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ పరీక్షల కోసం నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయగా 756 మంది అభ్యర్థులకు గాను 29 మంది హాజరుకాగా 127 మంది గైర్హాజరయ్యారు. డీఈవో నాలుగు కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ 5 సెంటర్లను తనిఖీ చేశారు.

రేపటి నుంచి కేటీపీఎస్‌లో కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు

పాల్వంచ, ఏప్రిల్ 25: టీఎస్ జెన్కో రాష్ట్రస్థాయి ఇంటర్ ప్రాజెక్టు కబడ్డీ, అథ్లెటిక్స్ టోర్నమెంట్ ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కేటీపీఎస్ 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటీపీఎస్ 5, 6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కేటీపీఎస్ ఏ కాలనీలోని సెంట్రల్ ఆఫీస్ వద్ద ఉన్న క్రీడా మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలోని వివిధ విద్యుత్ సౌధతో పాటు థర్మల్, హైడెల్ కేంద్రాల నుంచి వచ్చే వారికి వసతి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

అమ్మవారికి పుష్పార్చన చేస్తున్న అర్చకులు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 25: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలోని శ్రీకనకదుర్గ అమ్మవారికి అర్చకులు గురువారం సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అమ్మవారికి నిత్య పూజా కార్యక్రమాలు జరిపి 108 సువర్ణ పుష్పాలతో అర్చన చేశారు. అనంతరం హారతి, మంత్ర పుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు జరిపారు. పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

HETERO
WALK-IN INTERVIEW
A leading USFDA approved Pharmaceutical Company, One of India's leading generic pharmaceutical companies and the world's largest producer of anti-retroviral drugs is looking for following position for their manufacturing units & upcoming Hospitals located at Hi-tech City, Hyderabad.

Walk-In Interview Schedule

Venue	Qualifications	Location	Date & Time
SAI SPURTHI INSTITUTE OF TECHNOLOGY.	B.Sc. Life Sciences, M.Sc. Organic Chemistry, M.Sc. Analytical Chemistry - Production for QA and QC	Hetero Manufacturing Units	27.04.2024 (Saturday) 10.00 AM to 4.00 PM
B. Gangaram (V), Sathupalli (M)	B.A / B.Com. / B.Sc. Other than life sciences.	Sindhu Hospitals.	

Candidates who are unable to attend interview can send their profiles to Durgaprasad.d@hetero.com
Age limit is 18 to 26 years

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నేర విచారణలో జాప్యం చేస్తే చర్యలు

- ప్రతీ కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి
- పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 25: ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సబ్‌డివిజన్ల పోలీస్ అధికారులతో ఎస్పీ తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేర విచారణలో జాప్యం చేయకుండా, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. తప్పు చేసిన ఏ ఒక్క నేరస్తుడు చట్టం నుంచి తప్పించుకోకుండా వారికి వ్యతిరేకంగా అన్ని ఆధారాలను సేకరించి కోర్టులో హాజరుపరచి, శిక్ష పడేలా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పోలింగ్ రోజు సమయాన్ని తెలుపుతూ ఓటు వేసే విధంగా వారికి అవగాహన కల్పించి, ఓటింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి జూదాలను నిర్వహించేవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) టీ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు డీఎస్పీలు షేక్ అబ్దుల్ రెహమాన్, ఆర్ సతీశ్ కుమార్, వీ రవీందర్‌రెడ్డి, డీఎస్పీ చంద్రభాను, ట్రైనీ ఐపీఎస్ అధికారి విక్రాంత్ సింగ్, జిల్లాలోని అన్ని విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

మలేరియా నివారణ దినోత్సవం

బూర్గంపాడు: ర్యాలీలో వైద్యురాలు, సిబ్బంది

అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న డాక్టర్

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 25: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మలేరియా నివారణ దినోత్సవం జరిగింది. మలేరియా నివారణకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి జిల్లా అదనపు వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ వివరించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, ఏప్రిల్ 25: మండలంలోని మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మీసాహితి ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. బి.జీతు, బి.సోమ్లా, నాగమణి, రవి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ, ఏప్రిల్ 25: స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. డాక్టర్ వెంకటప్రకాశ్, వైద్య సిబ్బంది లక్ష్మి, పద్మ, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 2: మండలంలోని వినాయకపురం, గుమ్మడవల్లి పీహెచ్‌సీల ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. డాక్టర్ రాందాస్ నాయక్, డాక్టర్ మధులిక, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల, ఏప్రిల్ 25: పర్ణశాల పీహెచ్‌సీ డాక్టర్ రేణుకారెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వెంకట నరసమ్మ, శారద, అనసూయ, నాగేశ్వరరావు, పార్వతి, భూలక్ష్మి, నరసమ్మ, సారిక పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, ఏప్రిల్ 25: మండలంలోని మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మీసాహితి ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. బి.జీతు, బి.సోమ్లా, నాగమణి, రవి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులను నమోదు చేయండి

చెక్‌పోస్ట్ వద్ద రికార్డులను పరిశీలిస్తున్న శంకరానంద్ మిశ్రా

అశ్వారావుపేట, ఏప్రిల్ 25: ఎంపీ అభ్యర్థుల ఖర్చులను రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులతో వ్యయ పరిశీలకుడు శంకరానంద్ మిశ్రా చెప్పారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై అధికారులతో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం సమావేశమయ్యారు. అనుమతి ఉన్న వాహనాలనే ఎన్నికల ప్రచారంలో వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల వ్యయం నమోదుపై సూచనలు చేశారు. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు.

చంద్రుగొండ, ఏప్రిల్ 25: ఎన్నికల సెక్టోరియల్, బూత్ లెవల్ అధికారులతో తహసీల్దార్ సంధ్యారాణి గురువారం తహసీల్ కార్యాలయం సమావేశమయ్యారు. ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. డిప్యూటీ తహసీల్దార్ ఎల్.ప్రసన్న, ఎంపీడీవో అశోక్, ఆర్ఐ అక్బర్, ఏపీఎం సంతోష్, ఏవో వినయ్, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీపై వేయించిన ఓటింగ్ చిత్రాలను ఎంపీడీవో అశోక్ గురువారం పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ ఎదురుగా వాహనాలను ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. ఎన్నికల ఫాస్ట్ స్క్వాడ్ అధికారి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఏపీవో రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రామవరం ఎంసీహెచ్‌లో బాలింత మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆగ్రహం

బానోత్ చంద్ర(ఫైల్)

రామవరం, ఏప్రిల్ 25: భద్రాద్రి జిల్లా కేంద్రంలోని రామవరంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)లో ఓ బాలింత మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఇదే జిల్లాలోని జూలూరుపాడు మండలం టాక్యాతండాకు చెందిన బానోత్ చంద్ర (27) మొదటి కాన్పు ప్రసవం కోసం బుధవారం ఉదయం ఎంసీహెచ్‌లో చేరింది. పరీక్షించిన అనంతరం రాత్రి సుమారు 11 గంటల సమయంలో వైద్యులు ఆమెకు సాధారణ ప్రసవం చేశారు. పండంటి పాపకు ఆమె జన్మనిచ్చింది. అనంతరం బాలింతకు రక్తస్రావం ఆగకపోవడంతో వైద్యులు వెంటనే ఆపరేషన్ చేసి గర్భసంచిని తొలగించారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున సుమా రు నాలుగు గంటల సమయంలో చంద్ర మృతిచెందింది. అయితే, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మరణించిందంటూ ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, ప్రసవ సమయంలోనే ఆమెకు అధిక రక్తస్రావం జరిగిందని, దానికితోడు కార్డియాక్ అరెస్ట్ అయిందని, అందువల్లనే ఆమె మరణించిందని వైద్యులు చెబుతున్నారు.

నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న బాబురావు

కరకగూడెం, ఏప్రిల్ 25: మండలంలోని ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు అన్నారు. మండలంలోని భట్టుపల్లి, కరకగూడెం, అనంతారం గ్రామాల్లోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కొనుగోలుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. నకలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మోతే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అధికారులు సాయి నారాయణ, చటర్జీ, వెంకటేశ్వర్లు, రామశివరావు, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీలు వసూలుకు ఈవో చెక్

ఫ్లెక్సీలను ఏర్పాటు చేయిస్తున్న అధికారులు

భద్రాచలం, ఏప్రిల్ 25: భద్రాచలం పట్టణానికి రామయ్య దర్శనం కోసం వచ్చే వాహనాలకు ఆశీలు పేరుతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ సిబ్బందిని పెట్టి ఆశీలు వసూలు చేస్తున్నారు. నాలుగు చక్రాల వాహనాలకు రూ.50 వసూలు చేయాలి. కానీ రద్దీగా ఉన్నప్పుడు రూ.150 వసూలు చేస్తున్నారు. దీనికి దేవస్థానం ఈవో రమాదేవి చెక్ పెట్టారు. ఆలయ పరిసరాల్లోని కొన్ని ప్రాంతాలలో దేవస్థానం తరపున 'ఫ్రీ పార్కింగ్' బోర్డులను గురువారం ఏర్పాటు చేయించారు. ఈ బోర్డులు ఉన్న ప్రాంతంలో ఎటువంటి రుసుం చెల్లించకుండానే వాహనాలను పార్కింగ్ చేసుకోవచ్చని ఈవో తెలిపారు. దీనిపై స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్షతగాత్రురాలు మృతి

టేకులపల్లి, ఏప్రిల్ 25: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ ఆస్పత్రిలో మృతిచెందింది. ఆమె కుటుంబీకులు తెలిపిన వివరాలు.. మండలంలోని ప్రెగళ్ళపాడు పంచాయతీ తూర్పుగూడెం గ్రామానికి చెందిన బానోత్ లాలి(58), జనవరిలో బైక్‌పై భద్రాచలం నుంచి తూర్పుగూడెం వెళ్తుండగా బూర్గంపాడు క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగింది. ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ ఆస్పత్రుల్లో చికిత్స పొందింది. ఆ తర్వాత నుంచి ఇంటి వద్దనే ఉంటూ మందులు వాడుతున్నది. బుధవారం రాత్రి ఆమె మృతి చెందింది. ఆమెకు భర్త, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అంటుకున్న సెల్ టవర్


సెల్ టవర్‌పై వ్యాపించిన మంటలు

మణుగూరు టౌన్, ఏప్రిల్ 25 : షార్ట్ సర్క్యూట్‌తో సెల్ టవర్‌కు మంటలు వ్యాపించి ఎగసిపడ్డాయి. ఈ ఘటన మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామంలోని జియో సెల్ టవర్ ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్‌కు ఫైల్ నేమ్ః 25ఎస్‌పీకే01ః

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

భద్రాచలం, ఏప్రిల్ 25: పట్టణంలోని సాయిబాబా మందిరంలో భక్తులకు మజ్జి ప్యాకెట్లను ఆలయ మాజీ అధ్యక్షుడైన దివంగత మాగంటి సూర్యం పేరిట ఆయన కుటుంబ సభ్యులు గురువారం పంపిణీ చేశారు. అన్నదానానికి విరాళంఇచ్చిన భక్తురాలు దాసి సరస్వతిని ఆలయ కమిటీ సభ్యుడు కుంచాల రమేష్ సత్కరించారు.

'వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి'

సోంపల్లిలో జిర్రకుంట చెరువు వద్ద పనులు పరిశీలిస్తున్న ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి

సారపాక, ఏప్రిల్ 25: ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి సూచించారు. వేసవి దృష్ట్యా ఎండలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని సోంపలి జిర్రకుంట చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. అప్పగించిన కొలతల ప్రకారం పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈజీఎస్ సిబ్బంది స్వాతి, వెంకటేశ్, లింగా తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రేతల బైండోవర్

సారపాక, ఏప్రిల్ 25: మండలంలో గతంలో నాటు సారా విక్రయించిన వారిని, తయారు చేసిన వారిని ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం ఆదేశాల మేరకు ఎస్సై అల్లూరి సీతారామరాజా గురువారం స్థానిక తహసీల్దార్ ముజాహిద్ ఎదుట బైండోవర్ చేశారు. మండలానికి చెందిన కొందరు మహిళలు, పురుషులు నాటుసారా తయారీ, విక్రయాల్లో ఉన్నారు. వారిలో అనుమానాస్పదంగా ఉన్న 9 మందిని 110 సీఆర్‌పీసీ కింద, ఒకరిని 109 సీఆర్‌పీసీ కింద బైండోవర్ చేశారు. కాగా, వీరంతా మళ్లీ నాటుసారా విక్రయించినా, తయారు చేసినా రూ.లక్ష జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష ఉంటుందని అధికారులు హెచ్చరించారు. హెడ్‌కానిస్టేబుల్ హలీమ్, కానిస్టేబుల్ వీరబాబు, డ్రైవర్ వెంకట్ పాల్గొన్నారు.

రామయ్యకు నిత్య కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఏప్రిల్ 25: భద్రాచలం సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలోని బేడా మండపంలో నిత్య కల్యాణమూర్తులకు అర్చకులు గురువారం నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యా దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

జేఈఈ మెయిన్స్‌లో 'లిటిల్ ఫ్లవర్స్' ప్రతిభ

సత్తా చాటిన బాలికలతో లిటిల్ ఫ్లవర్స్ డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌బాబు

భద్రాచలం, ఏప్రిల్ 25: స్థానిక లిటిల్ ఫ్లవర్స్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటారు. కేలోత్ సాహితి 76.75 శాతం మార్కులతో 5756, భూక్యా నీహారిక 57.39 శాతం మార్కులతో 9722వ ర్యాంక్ సాధించారు. వీరిని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌బాబు అభినందించి సత్కరించారు.

జేఈఈ మెయిన్స్ అర్హులకు అభినందన

భద్రాచలం, ఏప్రిల్ 25: గిరిజన సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న గురుకుల కళాశాలల్లోని విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో ప్రవేశానికి సీట్లు పొందడానికి అర్హత సాధించారు. వీరిని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో అభినందించారు. ఆయన తెలిపిన వివరాలు.. ఖమ్మం ఎస్ఓఈ నుంచి పరీక్ష రాసిన 35 మందిలో అందరూ అర్హత సాధించారు. భద్రాచలం టీటీడబ్ల్యూఆర్ సీఓఈ నుంచి పరీక్ష రాసిన 33 మంది బాలికల్లో 21 మంది, దమ్మపేట టీటీడబ్ల్యూఆర్ సీఈఓ నుంచి 33 మందికిగాను 17 మంది, కిన్నెరసాని టీటీడబ్ల్యూఆర్ సీఈఓ నుంచి 26 మందికిగాను 17 మంది అర్హత సాధించారు. మొత్తంగా 127 మందికిగాను 85 మంది అర్హత సాధించారు. ప్రిన్సిపాల్స్‌ను, అధ్యాపకులను అభినందించారు.

ఏజెన్సీ గ్రామాల సందర్శన

లచ్చిగూడెంలో నర్సరీని పరిశీలిస్తున్న సుధీర్‌కుమార్

దుమ్ముగూడెం, ఏప్రిల్ 25: మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన కొత్తపల్లి, మారాయిగూడెం, రామచంద్రునిపేట, లచ్చిగూడెం, కోయనర్సాపురం, నారాయణరావుపేటను డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ గురువారం సందర్శించారు. మంచినీరు, పారిశుధ్య నిర్వహణ తదితరాలపై ఆరా తీశారు. లచ్చిగూడెంలోని నర్సరీని, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఎంపీవో ముత్యాలరావు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజిరెడ్డి

నూతన అధ్యక్ష, కార్యదర్శులతో నాయకులు

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 25: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రాజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాపు కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన రాష్ట్ర టీబీజీకేఎస్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్మిక సమస్యలపై తీర్మానాలు చేశారు. గడిచిన 21 సంవత్సరాల నుంచి వచ్చే గుర్తింపు ఎన్నికల్లో గెలిచేందుకు పనిచేస్తామన్నారు. అనంతరం అన్ని ఏరియాల నాయకులు, కార్యకర్తలు నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు.

నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న మాదిగ సంక్షేమ సంఘం నాయకులు

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 25: తల్లిదండ్రులను చిన్నతనంలో కోల్పోయిన నిరుపేద యువతి వివాహానికి రామవరం మాదిగ సంక్షేమ సంఘం నాయకులు అండగా నిలిచారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 8వ వార్డుకు చెందిన రెడ్డిపాక దేవిక వివాహానికి సంఘ నాయకులు రూ.25,400, 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు. నాయకులు కొయ్యడ వెంకటేశ్వర్లు, సామర్ల సమ్మయ్య, కొత్తూరు మదనయ్య, ఇల్లెందుల పోశయ్య, బరిగెల భూపేశ్, అవునూరి చంద్రయ్య, అంజయ్య, జంగం కృష్ణ, ఎల్లయ్య, షేక్ నాగుల్ మీరా, సావటి స్వామి పాల్గొన్నారుసీసీ రోడ్డు పనులు ప్రారంభం

జూలూరుపాడు, ఏప్రిల్ 25: మండలంలోని కాకర్ల గ్రామ సమీపంలోని పాలగుట్టపైకి రూ.47లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు గురువారం గుత్తేదారు ప్రారంభించారు. పనులను ఎంపీటీసీ పొన్నెకంటి సతీశ్‌కుమార్, మాజీ సర్పంచ్ రమాదేవి, సొసైటీ వైస్ చైర్మన్ చీమలపాటి భిక్షం, నాయకులు సొబ్బని కోటేశ్వరరావు, సొబ్బని లాలయ్య, చెరుకుమల్లి నవీన్, కొండె గోపాలరావు పరిశీలించారు.

పశువులను తరలిస్తున్న వ్యాన్ సీజ్

అశ్వారావుపేట, ఏప్రిల్ 25: అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న వ్యాన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవరం గ్రామస్తుడు వైబోయిన అప్పలకొండ, సమీప ప్రాంతాల్లో తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని వేముపూడి సంతలో విక్రయిస్తుంటాడు. పశువులను గురువారం తరలిస్తుండగా స్థానిక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై శ్రీరాముల శ్రీను గమనించారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో వ్యాన్‌ను సీజ్ చేసి, పశువులను పాల్వంచ గోశాలకు తరలించారు. అప్పలకొండపై కేసు నమోదు చేశారు.